శ్రీరామచంద్ర మిషన్®

# ఎకోస్ ఇండియా

సెప్టెంబరు 2008 సభ్యులకు మాత్రమే సంపుటి 1 సంచిక 5

ప్రియమైన సోదరీ సోదరులారా,

లక్నోలో జరిగిన పూజ్య గురుదేవుల జన్మదిన వేడుకల జ్ఞాపకాలను ఇంకా మనమందరము అనుభవిస్తున్నాము. వారిచ్చిన ఆధ్యాత్మిక దీవెనలను మాటల్లో వ్యక్తపరచలేము. ఆ భండారా యొక్క ప్రత్యేక కథనాన్ని, వివిధ కేంద్రాలకు గురుదేవులు చేసిన ప్రయాణాలు, మీరట్ ఆశ్రమ ప్రారంభోత్సవము, అనేక శిక్షణా కార్యక్రమాలు, పరిచయాత్మక సమావేశాలు మున్నగునవి ఈ సంచికలోని ముఖ్యాంశాలు.

భారతదేశములోని అన్ని కేంద్రాలలోను, ఆశ్రమాల్లోను నిర్వహింపబడుచున్న వ్యాస రచన పోటీ, ఐక్యరాజ్యాల మరియు శ్రీరామచంద్ర మిషన్‌ల సమిష్టి ఆధ్వర్యంలో నిర్వహింపబడుచున్న ముఖ్యమైన కార్య క్రమము.

నవంబరు సంచికకు పంపవలసిన వార్తా విశేషాలు, 2008 అక్టోబరు 10 లోపల చేరాలి. మీమీ జోన్ ఇన్‌ఛార్జీల ద్వారా, వార్తలను, ఫోటోలతో సహా పంపాలి.

ఎకోస్ ఇండియా






## పూజ్య గురుదేవుల 81వ జన్మదిన వేడుకలు - లక్నో

జూలై 20వ తేదీ సాయంత్రం మాస్టరుగారు కోల్‌కత నుండి విమానంలో దిగేసరికి, వేడుకల వాతావరణం వెల్లి విరిసింది. ప్రపంచం నలుమూలల నుండి సుమారు 42,000 మంది అభ్యాసీలు, పిల్లలు లక్నో ఆశ్రమానికి చేరారు. ఆశ్రమము లక్నోకి 25 కి.మీ. దూరంలో ఐ.ఐ.యమ్. క్యాంపస్‌కి సమీపంలో హర్దోయి మార్గంలో ఉంది.

జూలై 23వ తేదీ, సత్సంగము తర్వాత, న్యూఢిల్లీలోని ఐక్యరాజ్యసమితికి చెందిన శ్రీరాజీవ్‌చంద్రన్‌గారు, సభనుద్దేశించి మాట్లాడారు. ఈ శతాబ్దంలో ఐక్యరాజ్యాలు సాధించదలుచుకున్న ప్రగతి లక్ష్యాలైన శాంతి, ప్రశాంతత, సమానత్వము, ఆధిపత్యం లేని ముఖ్యంగా స్త్రీల గురించి మాట్లాడారు.

దాని తర్వాత మాస్టరుగారు చేసిన మరపురాని ప్రసంగంలో, శ్రీరామచంద్ర మిషన్, కుల, మత, భాష, జాతీయతా అడ్డంకులను ఎదుర్కొంటూ ఏ విధంగా మానవాళిలో సోదరభావాన్ని పెంపొందిస్తోందో తెల్పారు. ఇప్పటికి రెండు వేలకు పైన వివాహాలు మిషన్‌లో జరిపించబడ్డాయి. నూతన మానవాళి ఆవిర్భావానికి ఇవి మార్గదర్శకాలౌతాయి.

ప్రేమ ద్వారానే స్త్రీలకు ఆధిపత్యమివ్వాలి, అని మాస్టరుగారు నొక్కి వక్కాణించారు. "ప్రేమించండి, ఆదరించండి, మరియు రక్షణ కల్పించండి" అని వారన్నారు. భారతదేశంలో స్త్రీ వీధిలో భర్త వెనుక నడిచినా, ఇంట్లో వారు మహారాణులు అని గుర్తు చేశారు.

జూలై 24వ తేదీ, మాస్టరుగారు ధ్యానమందిరంలో ప్రవేశించేప్పుడు, మిలిటరీ బాండు జన్మదిన గీతిక నాలాపించారు. సత్సంగము తర్వాత 11 వివాహాలు జరిగాయి. ఆ రోజు జరిగిన, భక్తి గీతాలు, పాటలు, పద్యాలు అన్నీ మాస్టరుగారిపై ప్రేమను వ్యక్తీకరించాయి.

ధ్యానమందిరపు తెరపై తెల్పిన సందేశము "ఎప్పటికీ ఒక్కటిగా" (Together Forever). తెరపై బాబూజీ మహరాజ్, చారీజీగార్ల ఫోటోలున్నవి. ఈ మూడురోజుల ఉత్సవంలో 36 వివాహాలు జరిగాయి. అందులో 9 వివాహాలు పాశ్చాత్యులవి. ఈ ఉత్సవంలో మాస్టరుగారు నూతన పుస్తకాలు, సి.డి.లు మరియు డి.వి.డి.లను విడుదల చేశారు. "వారు, హుక్కా మరియు నేను" కు అనుబంధంగా 5 డి.వి.డి.లతో కూడిన మాస్టరుగారి ప్రసంగాలను "హబుల్, బబుల్" అనే పేరుతో విడుదల చేశారు.

వర్షాకాలం కావడంతో, ఆవరణలో అన్నిచోట్లా వర్షానికి తడవకుండా వుండే ఏర్పాట్లు చేశారు. అందుచేత అభ్యాసీలు అంతవర్షంలోను ఇబ్బందిలేకుండా వుండగలిగారు. ఈ ఏర్పాట్లకు రాత్రింబవళ్ళు పనిచేసిన వలంటీర్లను, పర్యవేక్షకులను మాస్టరుగారు అభినందించారు. వసతి, రక్షణ, రవాణా, పాదరక్షల ఏర్పాట్లు, ఆరోగ్యరక్షణ, వైద్య, వివాహముల ఏర్పాట్లు, క్యాంటీన్, పాకశాల, సహాయక ఏర్పాట్లు, పిల్లలకోసం, మంచినీటి సరఫరా మరియు నివాసమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను వలంటీర్లు చక్కగా నిర్వహించారు. ఇవే కాకుండా, బ్యాంకు, ఇంటర్‌నెట్ సౌకర్యాలు కూడ లభించాయి.

మాస్టరుగారు తమ దర్శనార్థం వచ్చిన వారితోను, మిషన్ కార్యకలాపాలు నిర్వహించడానికి, ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన వారితోను తీరికలేకుండా వున్నారు. మాస్టరుగారు మిషన్ (వర్కింగ్ కమిటీ) కార్యకలాపాలను పరిశీలిస్తూ, భవిష్యత్ కార్యక్రమాలను రూపొందిస్తూ వర్కింగ్ కమిటీ సభ్యులతో కొంత సమయం గడిపారు.

2008 జూలై 25వ తేదీ ఉదయము మాస్టరుగారు నిర్వహించిన సత్సంగముతో వేడుకలు ముగిశాయి. సత్సంగము తర్వాత భక్తిగీతాలు ఆలపించబడ్డాయి. సోదరులు యూ.యస్.బాజ్‌పాయ్, మిషన్ సెక్రటరీ గారు అంత్యోపన్యాసము చేశారు.







## 2008 జూన్-ఆగస్టు - మాస్టరుగారి పర్యటనలు

### బెంగుళూరు

మాస్టరుగారు రెండు మాసాల యూరోప్ పర్యటన ముగించుకొని 2008 జూన్ 15వ తేదీ దుబాయ్ నుండి బెంగుళూరు విచ్చేశారు. మాస్టరుగారిని స్వాగతించేందుకు, బెంగుళూరు మరియు పరిసర కేంద్రాలలోని అభ్యాసీలు అనేక మంది అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరారు.

ప్రస్తుతము నిర్మాణములో నున్న ధ్యానకేంద్రము, లాలాజీ నిలయములో మాస్టరు గారు సత్సంగము జరిపి, వివాహాలు చేశారు. (ఈ కేంద్రాన్ని "పరం ధామ్" అని పిలవాలని మాస్టరుగారు నిర్ణయించారు) బెంగుళూరుకు, తూర్పు, దక్షిణ మరియు ఉత్తర భాగాల్లోనున్న ఈ మూడు ఆశ్రమాల గురించి, ఆయా ప్రాంతీయుల అవసరాలకు వీలుగా నున్నట్లు మాస్టరుగారు చెప్పారు. వారి చిన్న ప్రసంగంలో, స్వయం క్రమశిక్షణ యొక్క ఆవశ్యకతను గుర్తు చేశారు. "వారు, హుక్కా మరియు నేను – సెట్ 2" కు సంబంధించిన డి.వి.డి.లు, "హబుల్ బబుల్" అనే పేరుతో రానున్నట్లు తెల్పారు.

జూన్ 20 నుండి 26 వరకూ మాస్టరుగారు క్రెస్ట్‌లో ఉన్నారు. కర్ణాటకలోని వివిధ కేంద్రాలనుండి అభ్యాసీలు నిరంతరం వస్తూనే వచ్చారు. యస్.యమ్.యస్.యఫ్. (SMSF) లైబ్రరీ చందాదారుల కార్డులను మాస్టరుగారు ప్రారంభించారు. ఈ కార్డుతో ఏ యస్.యమ్.యస్.ఎఫ్. లైబ్రరీలోనైనా వాడవచ్చు. అ లైబ్రరీలలో ఎన్నికచేసే పుస్తకాలు, మతాల గురించి, ఆధ్యాత్మికత గురించిన జ్ఞానాన్ని మరింత విస్తృతపరిచేందుకు, ప్రశంసించేందుకు సహాయపడగలవు.

క్రెస్ట్‌లో ఏర్పాటు చేయబోయే 250 కిలోల గంట గురించిన ప్రతి చిన్న వివరాన్ని మాస్టరుగారు ఎంతో శ్రద్ధగా తెలుసుకున్నారు. ఫ్రాన్సు నుండి వచ్చిన ఈ గంటను ఎంతో సంతోషంతో ప్రారంభించారు. చెన్నైకు వెళ్తూ, జూన్ 28వ తేదీ రాత్రి నాట్రంపల్లిలో బస చేశారు.

రెండున్నర నెలల అనంతరము చెన్నైకు వచ్చిన ప్రియతముని స్వాగతించేందుకు పెద్ద సంఖ్యలో అభ్యాసీలు వచ్చారు. రోడ్డు ప్రయాణము చేసి వచ్చినా, మాస్టరుగారు కాటేజి వద్ద అభ్యాసీలతో కొంత సమయము గడిపారు.

జూలై 6వ తేదీ ఉదయము, సత్సంగ్ తర్వాత, మాస్టరుగారు, "వారు, హుక్కా మరియు నేను" పుస్తకానికి తమిళ అనువాదాన్ని విడుదల చేశారు. వారికి అభ్యాసీలను కలుసుకునేందుకు ఎప్పుడూ సహాయము లభిస్తుంది. వీలు కల్పించుకొని లాలాజీ మెమోరియల్ ఒమెగా అంతర్జాతీయ పాఠశాలకు వెళ్ళారు. అందలి పదవతరగతి విద్యార్థులను బాగా చదవమని విన్నవించారు. ఈ విద్యార్థులు స్కూలు నుండి పదవతరగతి బోర్డు పరీక్షలు హాజరవుతున్న తొలి బ్యాచి.















▲ బెంగుళూరు



▲ నౌకుచియాతాల్



▲ చెన్నై



▲ సత్ఖోల్



▲ షాజహాన్‌పూర్



▲ సత్ఖోల్



▲ ఫుజియాబాద్

జూలై 14వ తేదీ మాస్టరుగారు కోల్‌కత వెళ్ళారు. జూలై 18వ తేదీ, గురు పూర్ణిమ సందర్భంగా వారితో కలిసి ఉండేందుకు భారతదేశం నలుమూలల నుండి అనేకమంది అభ్యాసీలు అక్కడ చేరారు. జూలై 20వ తేదీ లక్నో ఉత్సవాల కోసం మాస్టరుగారు లక్నో చేరారు.

లక్నో ఉత్సవాల అనంతరం మాస్టరుగారు జూలై 28వ తేదీ లక్నో నుండి కారులో షాజహాన్‌పూర్ ప్రయాణించారు. బాబూజీగారి ఇంటిని దర్శించి అక్కడున్న కొద్దిమంది కోసం సత్సంగ్ నిర్వహించారు. అక్కడినుండి ఆశ్రమానికి వెళ్ళి, సత్సంగ్ నిర్వహించి, మధ్యాహ్నానికి రుద్రపూర్ వెళ్ళేముందు అభ్యాసీలతో కొంత సమయము గడిపారు.

మాస్టరుగారు 29వ తేదీ మధ్యాహ్నము గం.3-30 ని॥లకు సత్ఖోల్ చేరారు. మధ్యలో నౌకుచియాతాల్ వద్ద కొంతసేపు విరామము తీసుకున్నారు.

30వ తేదీ ఉదయము సత్సంగ్ నిర్వహించి, ఒక సోదరుడు పాడిన చక్కటి పాటను విన్నారు. సత్ఖోల్‌కు జరిపిన చిన్న దర్శనాన్ని ముగించుకొని రుద్రాపూర్, మొరాదాబాద్‌ల మీదుగా మాస్టరుగారు మీరట్ వెళ్ళారు.

## మాస్టరుగారిచే మీరట్ ఆశ్రమ ప్రారంభోత్సవము

2008 ఆగస్ట్, 1వ తేదీ సత్సోల్ నుండి ఢిల్లీ చేరేముందు, కొద్దిమంది అనుచరులతో మీరట్ కేంద్రాన్ని దర్శించారు. మొరాదాబాద్‌లో ఉపాహారము ముగించుకొని, ప్రారంభోత్సవానికి సిద్ధంగానున్న క్రొత్త మెడిటేషన్ హాలు, మాస్టరుగారి కాటేజి ఉన్న మీరట్ ఆశ్రమ స్థలానికి వెళ్ళారు. రిబ్బను కత్తిరించి, ప్రారంభోత్సవ ఫలకముపైనున్న తెర తొలగించి, క్రొత్త ఆశ్రమాన్ని బాబూజీ మహరాజ్‌కు అంకితము చేశారు. మాస్టరుగారు సత్సంగ్ నిర్వహించి, అక్కడ చేరిన 1500 మంది అభ్యాసీల నుద్దేశించి ప్రసంగించారు. మాస్టరుగారు రావణుని భార్య మండోదరి మీరట్‌కు చెందినవారని హాస్యంగా చెప్పారు. రాక్షస కుటుంబానికి చెందిన స్త్రీ అయినప్పటికీ, ఆమె ఉత్తమురాలన్నారు. ఈ క్రింది విషయాలను ఉటంకించారు.

1. మౌనంగా ఉండాలనే నిర్ణయం తీసుకోవాలి. అది మానసిక ఘర్షణ తగ్గిస్తుంది.
2. అంతర్గతంగా గాని, లేక బాహ్యంగా గాని ఏదో ఒక దానిని సాధించాలి. రెండింటినీ సాధించుట వీలుకాదు.
3. కనీసం ఏది చెయ్యకూడదో నిర్ణయించుకోవాలి.
4. ధర్మంగా సంపాదించడము, భార్యాభర్తల మధ్య ఆధ్యాత్మిక అనుబంధము అతి ముఖ్యము.

అభ్యాసీలు తమ పేరులో కులాన్ని తెలిపే భాగాన్ని తొలగించుకోవాలనీ, న్యాయపరమైన ప్రకటన చేసిన తర్వాత, ఆ విషయాన్ని మాస్టరుగారికి తెల్పాలనీ చెప్పారు. బాబూజీ మహరాజ్‌గారు తమ ఇంటి పేరును ఒకప్పుడు తొలగించారు.

మాస్టరుగారు ఆ మధ్యాహ్నము కారులో ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళారు.











# ప్రచురణలు

## క్రొత్త విడుదలలు





### హబుల్ బబుల్

ఈ సంవత్సరానికి ఇది ప్రత్యేక విడుదల "వారు, హుక్కా మరియు నేను" కు అనుబంధం గా సాగిన మాస్టరుగారి ప్రసంగాలు ఇందులో ఉన్నాయి.

మాస్టరుగారు చెప్పినట్లుగా, "హద్దులు లేని ఆ పిలుపుకు స్పందించ మని అభ్యాసీలనందరినీ నేను కోరుచున్నాను. మన కొరకు ఎదురుచూస్తున్న ఆ సువిశాల ప్రదేశములో, మనము చూచుటకు ఏమీ లేదు, ఆనందించేందుకు ఏమీ లేదు, ఆశించేందుకు ఏమీ లేదు, సాధించేందుకు ఏమీ లేదు, అన్నిటికంటే ముఖ్యంగా పోగొట్టుకొనుటకు ఏమీలేదు. మనమా పిలుపుకు స్పందించేంతవరకు, గడ్డము మామూలు గడ్డమే, హుక్కా మామూలు హుక్కాయే, పొగ మామూలు పొగే. కాని మనకందరకూ అది హబుల్ బబుల్ కావాలి.


ఈ ఐదు డి.వి.డి.ల వ్రాతప్రతి పుస్తకరూపంలో మాస్టరుగారి ప్రసంగాలను అందమైన బాక్స్‌లో అమర్చబడ్డాయి.

### డి.వి.డి. సెట్ – జూలై 2008



డి.వి.డి. సెట్–జూలై 2008లో, 2005 నుండి 2007 మధ్యకాలంలో మాస్టరుగారు డెన్మార్క్, చెన్నై, బెంగుళూరు, తిరుప్పూర్‌లలో చేసిన ప్రసంగాల సమాహారము.

### హిందీ విడుదలలు



లక్నో ఉత్సవాలలో, మాస్టరుగారి ప్రసంగాలను రెండు ఆడియో సి.డి.లుగా విడుదల చేశారు.


1985 నుండి 1996 మధ్యకాలంలో చేసిన 14 ప్రసంగాలను హిందీ సి.డి.– మొదటి భాగంగా విడుదల చేశారు.

ప్రేమే దైవము అనే వీడియో సి.డి.లో 1993–94 మధ్యకాలంలో ఘజియాబాద్, కోట, బేహజ్ మరియు ఇండోర్‌లలో చేసిన ప్రసంగాలున్నవి.

### మాస్టర్స్ ఛాయిస్

సంగీతంలో నైపుణ్యము కలిగిన సోదరీ, సోదర అభ్యాసీలు పాడిన పాటల సమాహారమిది. ఈ ఆల్బమ్‌నందు రెండు పాటల సి.డీ. లున్నవి.

### హార్ట్ స్పీక్ – 2007




2007లో మాస్టరుగారు ఇండియాలోను, విదేశాల్లోను చేసిన మొత్తము ప్రసంగాల సమాహార మిది. దీనిలో 2006 మరియు 2007 సంవత్సరాల లో మాస్టరుగారు అభ్యాసీలతో చేసిన ఇష్టాగోష్టి చర్చ లున్నవి.

## ఉత్తరాఖండ్: వి.బి.యస్.ఇ. ఉపాధ్యాయులకు శిక్షణ

2008 జూన్, 28-29 తేదీలలో డెహ్రాడూన్ ఆశ్రమంలో ఏర్పాటుచేసిన విలువల ఆధారిత, ఆధ్యాత్మిక విద్య కార్యక్రమానికి ఉపాధ్యాయుల శిక్షణకై ఉత్తరాఖండ్ నుండి 70 మంది అభ్యాసీలు, ఉత్తరప్రదేశ్ నుండి 9 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

ఉత్తరాఖండ్ జోనల్ ఇన్‌ఛార్జిగా నున్న సోదరుడు యమ్.యల్. మిరల్ శిక్షణా కార్యక్రమములోపాల్గొన్నవారికిఆ హ్వానముప లికారు.సోదరినీ రాం ఘువంశి వి.బి.యస్.ఇ. కి పూర్వరంగాన్ని విశదీకరిస్తూ, స్మృతి వారు వెలువరించిన ఉపాధ్యాయ దర్శినిని గురించి తెల్పారు.

డెహ్రాడూన్ కేంద్రానికి చెందిన సోదరులు ఆర్.యస్. చౌహాన్, పాఠశాలల్లో విలువల ఆధారిత, ఆధ్యాత్మిక విద్యను ప్రవేశపెట్టడానికి అనుమతించారని, అందుచేత అభ్యాసీలకు ఉపాధ్యాయులుగా శిక్షణ పొందాల్సిన అవసరాన్ని తెల్పారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో సోదరీలు చంద్రకాంత, ప్రీతీలు వి.జి.యస్. ఇవి తరగతుల్లో ఎలా బోధించాలో, బోధించి చూపించారు. అనేక నమూనాలు, కథలు, ఉదాహరణలు మరియు కార్యక్రమాలను ఉపయోగించి బోధించడం శిక్షణా కార్యక్రమానికి తలమానికము. ఉపాధ్యాయులలో సోదరులు జి.డి. సరిన్ మరియు రమేష్ దలకోటి ఉన్నారు.

టీ తర్వాత గ్రూప్ కార్యక్రమాలు ప్రారంభమైనాయి. దీన్లో 4 గ్రూపులు ఏర్పరిచారు.

**గ్రూప్-1 :** వి.జి.యస్.ఇ. ని తరగతి గదుల్లో బోధించే వలంటీర్లు దీన్లో ఉన్నారు.

**గ్రూప్-2 :** వి.జి.యస్.ఇ. ని గురించి ఉపాధ్యాయులతో ఒక్కొక్కరితో విడిగా మాట్లాడే వలంటీర్లు దీన్లో ఉన్నారు.

**గ్రూప్-3 :** ఉపాధ్యాయులకు, అభ్యాసీలకు శిక్షణనిచ్చే వలంటీర్లు దీన్లో ఉన్నారు.

**గ్రూప్-4 :** వి.బి.యస్.ఇ.ని గురించి సంస్థల యాజమాన్యంతో మాట్లాడే అభ్యాసీ వలంటీర్లు దీన్లో ఉన్నారు.

ఈ గ్రూపులలోన న్న ప్రతిఅ భ్యాసిత మపాత్రనుఎ లాని ర్వహించాలోవ్ యక్తము చేసే అవకాశాన్ని జడ్జిల ముందు ప్రదర్శించారు.

కార్యక్రమం ముగింపు సందర్భంగా, ఉత్తరాఖండ్ జోనల్ ఇన్‌ఛార్జిగా నున్న సోదరులు యమ్.యల్.మిట్టల్, కార్యక్రమములో పాల్గొన్నవారిని, అధ్యాపకులను అభినందించారు. వీరందరూ మాస్టరుగారు కోరుకున్నట్లుగా వి.జి.యస్.ఇ. కార్యక్రమాన్ని ముందుకు నడిపించగలరని ఆశించారు.





## వ్యాసరచన

శ్రీరామచంద్ర మిషన్, ఐక్యరాజ్యసమితి - పౌర సమాచార విభాగం యొక్క ఎన్.జి.ఓ.గా డిసెంబరు 2005 నుంచి వ్యవహరిస్తున్నది. వారితో మన సాంగత్యం వలన, వారి పట్ల మనకు గల అంకిత భావముచే, ప్రాపంచిక సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టవలసియున్నది.

ఐక్యరాజ్యాల అంతర్జాతీయ యువత దినోత్సవాన్ని ఆగస్టు 12న జరుపుకుంటున్న సందర్భంగా ఎస్.ఆర్.సి.యం. వారు పాఠశాలలు మరియు కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు.

**సీనియర్ క్యాటగిరి** (17-24 సంవత్సరాల వయస్కులకు)
"ఆత్మగౌరవం మరియు ఆత్మ విశ్వాసం శీలాన్ని తీర్చిదిద్దుతాయి."

**జూనియర్ క్యాటగిరి** (10-16 సంవత్సరాల వయస్కులకు)
"సత్యమే ధైర్యం" అన్న అంశాలపై నిర్వహిస్తున్నారు.

ఈ వ్యాసరచనకు ఆఖరుతేదీ ఆగస్టు 31.

## గుల్బర్గా - కర్నాటక



గుల్బర్గా ఆశ్రమంలో మాస్టరుగారి కాటేజి ఎదుట నున్న లాన్‌లో, 2008 జూలై 6వ తేదీ అభ్యాసీల పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. అంశము - సహజమార్గములో చేరిన తర్వాత తల్లి దండ్రులలోను, బంధువులలోను, పిల్లలు ఏ విధమైన మార్పు గమనించారు. వేర్వేరు వయసున్న 11 మంది పిల్లలు పాల్గొన్నారు. ఇది ఒక చిన్న ప్రారంభము మాత్రమే. చిత్రలేఖనములో కూడా పోటీ నిర్వహించడానికి ప్లాను వేసుకున్నారు.

## నంజంగుడ్ - కర్నాటక

మైసూరుకి సమీపములోనున్న నంజంగుడ్‌లో నున్న అభ్యాసీలకు మరొక వినూత్న అనుభవం ఎదురైంది. ఆల్ ఇండియా వ్యాసరచన పోటీలో పాల్గొనే విద్యార్థుల కొరకు, స్థానిక పాఠశాలలకు వెళ్ళినప్పుడు, 13 పాఠశాలల నుండి 105 మంది విద్యార్థులు 2008, జూలై 13వ తేదీన వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా నున్న స్థానిక అభ్యాసీలు ఆ పేపర్లను వాల్యూ చేసి బహుమతులనిచ్చారు. వారి వారి పాఠశాలల్లో మిషన్‌కు సంబంధించిన పుస్తకాలను బహుమతులుగా పంచారు.




## "కేంద్రము ఎదుగుదలకు నేనెలా సహాయపడగలను?"

2008, ఆగస్టు 10వ తేదీన ఇండోర్ కేంద్ర అభ్యాసీలకు ఈ ప్రశ్న వేయబడింది. ఇంతక్రితమే లక్నో ఉత్సవాల్లో పాల్గొన్న వీరికి, ఇది కరతలామలకము. వారు ఉత్సాహంగా దీన్ని చర్చించారు.

ఎదుగుదల అంటే ఏమిటి? ఇది సంఖ్యాపరమైనది కాదు. అభ్యాసీలో స్వయంగా జరిగే ఎదుగుదల, కన్పించే మార్పు. సేవా కార్యక్రమాల ద్వారా మనం ఎదుగుతాము. మనం ఎదిగే కొద్దీ కేంద్రము అంటే స్థానికము కాదనీ, విశ్వానికి సంబంధించినదనీ తెలుస్తుంది.



మనం ముఖ్యంగా చేయగలిగింది, వారితో సహకరించడమే. వారు మనపై పని చేసేప్పుడు, మన ఆలోచనలతో నిరోధాన్ని కల్గించకుండా, నిజమైన ఉన్నతి కొరకు, బేషరతుగా వారి ఆజ్ఞలను పాటించాలి.

### నాయకత్వ నైపుణ్యాల గురించిన సృజనాత్మక వర్క్‌షాప్

నిజంగా పనిచెయ్యాలనుకున్న వలంటీర్లకు, 2008, జూన్ 22వ తేదీ, వడోదర ఆశ్రమంలో క్రొత్త తరహా వర్క్‌షాప్ జరిగింది. పారిశ్రామికంగా తర్ఫీదు పొందిన వ్యక్తి, ముగ్గురు ప్రిసెప్టర్లతో సహా మొత్తము 25 మంది అభ్యాసీలతో దీనిని నిర్వహించారు.

ఫలప్రదమైన భావవ్యక్తీకరణ, సృజనాత్మకంగా సమస్యా పరిష్కారము, పనిచేసేప్పుడు, ప్రజలను, అవసరాలను గుర్తించి నాయకత్వాన్ని అర్థం చేసుకోగల నైపుణ్యాలు మున్నగునవి చెప్పబడినవి. ఈ ప్రాపంచికపరమైన సమస్యలను పరిష్కరించడానికి అభ్యాసీలు సృజనాత్మకంగా ఆలోచించేటట్లు చేశారు. పనిచేసేప్పుడు, అనుభూతిని ఇతరులతో పంచుకుంటూ, నేర్చుకున్న పాఠంలో నిమగ్నమైపోవాలి. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అభ్యాసీలందరూ, పెద్ద భండారాలలో గాని మరి ఏ ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పుడు గాని, వలంటీరుగా తాము చేసే పనిని, నాయకత్వ లక్షణాలకు అన్వయించడానికి ప్రయత్నించారు.

## అహ్మదాబాద్‌లో యువతకు అధికతర శిక్షణ



2008, జూన్ 22వ తేదీ గుజరాత్ నుండి 45 మంది యువ అభ్యాసీలు జోన్‌లో జరిగిన ఒకరోజు కార్యక్రమములో పాల్గొన్నారు. "ఉత్సాహముంటే మార్పు వస్తుంది" అనేది ఆనాటి నినాదము. పాల్గొన్నవారిని 5 టీములుగా విభజించి, ప్రిసెప్టర్లు ఈ క్రిందివిషయాలలో అవగాహన కల్గించారు. స్కిట్లు తయారుచెయ్యడం, సామూహిక చర్చలు, అప్పటికప్పుడు మాట్లాడటం, ప్రశ్నలు-సమాధానాలు మున్నగునవి. సాంస్కృతిక కార్యక్రమము తర్వాత, విందుభోజనముతో కార్యక్రమము ముగిసింది.

ఆ రోజంతా సంతోషము, ఉత్సాహముతో హాలు నిండిపోయి, కార్యక్రమ నినాదానికి అనుగుణంగా వుండటాన్ని ముఖ్యంగా గమనించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన పెద్దలు కూడ దీనికి మినహాయింపు కాదు.

## తమిళనాడు - నైవేలీలో ఆధ్యాత్మిక కూటమి

నైవేలీ లిగ్నైట్ బొగ్గగనులకు ప్రసిద్ధి. 2008, జూన్ 29వ తేదీ మిషన్ కేంద్రములో ఒక రోజు కార్యక్రమము నిర్వహించబడినది. చుట్టుప్రక్కల కేంద్రాలైన కడలూర్, పాండిచ్చేరి, విల్లుపురం, వృద్ధాచలం మరియు పన్రూటిల నుండి 140 మంది అభ్యాసీలు, 15 మంది పిల్లలు పాల్గొన్నారు.

మూడు యమ్‌లైన మాస్టర్, మిషన్, మెథడ్‌లపై క్విజ్ కార్యక్రమం జరిగింది. ప్రేమ, ఓర్పు, అంకితభావము, సోదరత్వము మున్నగు అంశాలపై ఎంతో ఉత్సాహంగా క్లుప్తంగా మాట్లాడారు. అభ్యాసీలు ఒక స్కిట్ అందించారు. కుటుంబ జీవితంపై సహజమార్గ ప్రభావము అనే అంశాన్ని ఒక అభ్యాసీ దంపతులు ఇచ్చిన ఇంటర్వ్యూ-అనుభవాల్ని పంచుకోవడం నిజంగా ఉపయుక్తంగా వుంది. అన్నిటికీ మించి, ఇద్దరు అభ్యాసీలు సత్సంగము అంటే ఏమిటి అని చెప్పడం, ఆ తర్వాత చర్చలు, విశదీకరణలు బాగున్నాయి.







## శిక్షణా కార్యక్రమాలు

### ధన్‌బాద్

జూన్ 28, 29 తేదీలలో, కోల్‌కత, రాణిగంజ్, ధన్‌బాద్, సింధ్రి, బొకారో మరియు గిరిది కేంద్రాలనుండి 80 మంది అభ్యాసీలు రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి ఇతర కేంద్రాలలోని అభ్యాసీ వలంటీర్లు చేయూతనివ్వగా, ధన్‌బాద్ సెంటర్-ఇన్‌ఛార్జి సోదరులు వై.పి.కె. మూర్తి గారు నిర్వహించారు.

మొదటిరోజున ప్రముఖంగా తెల్పిన విషయము – నిర్మలీకరణ ధ్యానము, ప్రార్థన గురించి. ఆ సాయంత్రము "సహజమార్గము-ఒక జీవన విధానము" అనే నినాదంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం జరిగింది. ప్రిసెప్టర్ల ప్రసంగాల తర్వాత, అతిథులకు, ప్రిసెప్టర్లకు మధ్య ఇష్టాగోష్టి ఎంతో ఆసక్తిదాయకంగా ఉన్నాయి.

రెండవరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమం తర్వాత, "సహజమార్గంలో చేరక ముందు, తర్వాత" అనే అంశంపై చర్చ జరిగింది. అభ్యాసీలు తమ హృదయము నుండి మాట్లాడటంతో చర్చ చాలా ఫలప్రదంగా వుంది. వారి అనుభవాలన్నింటిలో అద్భుతాలే. దీనిని బట్టి సహజమార్గంలో చేరిన మొదటిరోజునుండీ, మాస్టరుగారు మనతోనే ఉన్నారు అనే విషయం తెలుస్తోంది.

### తిన్‌సుకియా



తిన్‌సుకియా మరియు చుట్టుప్రక్కల కేంద్రాలైన దిబ్రూగర్, సిబ్‌సాగర్, నాజిరా, దిగ్బోయ్, దూమ్‌దూమా, నహర్‌కతియా మరియు దులియాజన్, అరుణాచల్‌ల నుండి 200 మందికి పైగా అభ్యాసీలు, జూన్ 29వ తేదీన జరిగిన శిక్షణా కార్యక్రమంలో, తిన్‌సుకియా ఆశ్రమంలో పాల్గొన్నారు.

మాస్టరుగారి ఆవేదన, నైతికత, సహజమార్గ సాధన మున్నగువాటి గురించి తెల్పారు. ఆ తర్వాత ప్రశ్నోత్తరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటరుగా నున్న సోదరులు అశోక్‌సేన్ గుప్తాగారు మాస్టరుగారు చెప్పిన విషయాలను తిరిగి చెప్పారు. "మనము దేనిని గ్రహించినా, తిరిగి అందరికీ పంచాలి" మాస్టరుగారు గోవాలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి అభ్యాసి సంవత్సరానికొక క్రొత్త అభ్యాసీని చేరిస్తే, మిషన్ తేలికగా పెరుగుతుంది.

బాబూజీ మాస్టరు అనేకసార్లు తిన్‌సుకియా వచ్చినప్పుడు తీసిన ఫోటోలను ప్రదర్శించారు. ఈ ప్రాంతాన్ని గురించిన బాబూజీ కల ఇంకా నెరవేరలేదు. కాని అందరము కలిసి ప్రయత్నిస్తే, పూజ్య గురుదేవుల కృపతో, ఆ కలను సుసాధ్యము చేయవచ్చు.

### గుల్బర్గా

జూలై 6వ తేదీ గుల్బర్గా ఆశ్రమంలో, క్రొత్త అభ్యాసీల కొరకు, ఒకరోజు శిక్షణా కార్యక్రమము నిర్వహించబడినది. 25 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సహజమార్గ సాధనా విధానములోని మూలాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని ముఖ్యంగా చెప్పారు.



### ఢిల్లీ కేంద్రంలో యువతకు వర్క్‌షాప్

2008, జూలై 6న ఢిల్లీలో వర్క్‌షాప్‌లో పాల్గొన్న యువ అభ్యాసీలకు, అదొక నూతన, ఉత్తేజపూరితమైన అనుభవము. "నీవు సాధించాలనుకున్నదంతా ఇక్కడే, ఇప్పుడే" అనే నినాదాన్ని అనుసరించారు. అభ్యాసీలను ఎనిమిది గ్రూపులుగావి భజించి,కో-ఆర్డినేటర్లస హాయంతో,ఈ క్రిందివి షయాలను చర్చించారు. సమతుల్యత, ప్రేమ, నమ్మకము, ఓపిక, ఇచ్ఛాశక్తి, ఇక్కడే ఇప్పుడే, క్రమశిక్షణ మరియు కాలము కార్యక్రమములో పాల్గొన్న యువత స్వామి వివేకానందులవారి పిలుపు "లేవండి మరియు మేల్కొనండి" (ఉత్తిష్ఠత జాగృత) కు అనుగుణంగా స్కిట్ ప్రదర్శించారు .

మాస్టరుగారు యువతను హెచ్చరిస్తూ, ఆధ్యాత్మికతలో నున్న ప్రమాదాలను, కోరికలు గమ్యాలు ఉన్నప్పటికీ ప్రాపంచిక నాగరికతకు ఏ విధంగా లోనౌతామో గుర్తుచేశారు. ఈ క్రింది నియమాలను గుర్తుంచుకోవాలి. తెలివి విచక్షణా జ్ఞానాన్నిస్తుంది. మనస్సును క్రమశిక్షణతోను, విచక్షణతోను ఉపయోగించాలి. సంతోషాన్నిచ్చే అత్యంత ఉన్నత కార్యాన్ని నిర్వర్తిస్తూ, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతిరోజు జీవించాలి.

### సిలిగురి

సిలిగురి, పరిసర కేంద్రములైన రాయ్‌గంజ్, డార్జిలింగ్, బిజోన్‌బరి మరియు గాంగ్‌టాక్‌లనుండి వచ్చిన 50 మంది అభ్యాసీలకు, సహజమార్గ సాధనా విధానాన్ని గురించి విశదీకరించడమైనది. సిలిగురి, రిషిభవన్‌లో 2008, జూన్ 7, 8 తేదీలలో సహజమార్గ సాధన గురించిన రెండు రోజులు వర్క్‌షాప్ జరిగినది. ప్రత్యేక సిట్టింగులు, సత్సంగములే కాకుండా, అనుదినము చేసే సాధన, నిరంతర స్మరణ, దశనియమాల గురించి విశదీకరించడమైనది. క్రొత్తగా చేరిన అభ్యాసీలకు ఈ వర్క్‌షాప్ ద్వారా, వారి సందేహాలు నివృత్తి కావడంతో, ఇది ఎంతో ఉపయోగకారి అయినది. ఇటువంటి వర్క్‌షాప్‌లు అప్పుడప్పుడూ నిర్వహించాలని చాలామంది అభ్యాసీలు కోరారు.

## ఓపెన్ హౌస్ సదస్సులు

**దిబ్రూఘర్**

2008, జూన్ 28న సో॥ దూంగర్‌మల్ అగర్వాల్‌చే దిబ్రూఘర్ కేంద్రములో ఓపెన్‌హౌస్ సదస్సు ఏర్పాటు చేయబడినది. 33 మంది ఆహ్వానితులు వచ్చారు. వారిలో 9 మంది వెంటనే సిట్టింగ్స్ తీసుకున్నారు. మరికొంతమంది త్వరలోనే సాధన ప్రారంభించే ఉద్దేశ్యము వ్యక్తపరిచారు. గౌహతి కేంద్రము నకు చెందిన సో॥ అశోక్‌సేన్ గుప్తా ఓపెన్‌హౌస్ సదస్సు నిర్వహించారు.

**నంద్యాల, ఆం.ప్ర.**

జూన్ 4 నుండి 8వ తేదీ వరకు నంద్యాల పురపాలక ఉన్నత పాఠశాలలో 150 మంది అధ్యాపకులకు యోగా మరియు ధ్యానములో, మూడు విభిన్న బ్యాచీలలో, సమతుల్యమైన, ఒత్తిడిలేని జీవితము ఎలా గడపాలో అన్న విషయాన్ని కూలంకషంగా చర్చించారు. జూన్ 26వ తేదీ నంద్యాలలోని పుల్లోజీరావు ఉపాధ్యాయ వృత్తి కళాశాలలో, “సహజమార్గ సాధనా విధానము అధ్యాపక వృత్తికి ఏ విధంగా ఉపయోగపడుతుంది?” మరియు “విద్యార్థులలో ఏ విధంగా ఆధ్యాత్మిక విలువలను చొప్పించాలి” అన్న విషయంపై అభ్యాసీ సోదరులు ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. 60 మంది అధ్యాపక వృత్తి ట్రైనీలు పాల్గొన్నారు.

**మందమర్రి, ఆం.ప్ర.**

క్రైస్తవ మిషనరీకి చెందిన కార్‌మెల్ ఉన్నత పాఠశాల యాజమాన్యము కోరిక మేరకు, 70 మంది అధ్యాపకులకు ఒక కార్యక్రమము నిర్వహించబడింది. అప్పటికే సాధన చేస్తున్న కొందరు అధ్యాపక అభ్యాసీలు, ధ్యానము యొక్క ఆవశ్యకతను, అందులో వారి అనుభవాలను చెప్పారు. పాఠశాల నోటీస్ బోర్డులో మిషన్ ప్రార్థనను ప్రదర్శించారు.

**వడోదర, గుజరాత్**



2008, జూలై 6, ఆదివారమునాడు, అలకాపురిలోని బరోడా ఉన్నత పాఠశాల కళామందిరములో 90 మంది అధ్యాపకులకు, అతిథులకు ఓపెన్‌హౌస్ నిర్వహించబడింది. వక్తలు ఈ క్రింది విషయాలను తెల్పారు. జీవితములో ఆధ్యాత్మికత యొక్క ఆవశ్యకత మరియు ధ్యానము యొక్క ప్రాముఖ్యత, సహజమార్గ సాధనలోని ముఖ్యాంశాలు, మానవ మనస్సుపై దాని ప్రభావము, సహజమార్గ సాధన ద్వారా తమలో కల్గిన మార్పును ఇతరులతో పంచుకోవడం జరిగింది.

**గుల్బర్గా: గ్రామీణ ధ్యాన ప్రారంభాలు**




2008, జూలై 6వ తేదీ, ఐనోలీ గ్రామములోని ఒక అభ్యాసీ ఇంట్లో మేడపైన జరిగిన సమావేశానికి 25 మంది అతిథులు వచ్చారు. సహజమార్గ ఉపన్యాసాల తర్వాత ప్రశ్నోత్తర కార్యక్రమము జరిగింది. అదే ప్రాంతములోని కనకపురా గ్రామములో ఒక అభ్యాసీ ఇంటిలో 35 మంది అతిథులు కార్యక్రమానికి హాజరైనారు. ఈ రెండు సమావేశాలు గ్రామీణ వాతావరణములో, సులభ పద్ధతిలో వివరించడం జరిగింది. ఇది ప్రేక్షకులలో ప్రేరణ కల్గించి, తమ ప్రస్తుత సాధన గురించి పునరాలోచించేటట్లు చేసింది.

**కొడైకెనాల్, తమిళనాడు**


కొడైకెనాల్, తమిళనాడులో ఒక వేసవి విడిది. మధురై సెంటరుకు చెందినది. మధురలోని ప్రిసెప్టర్లు ఈ ప్రాంతంలో మిషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. 2008, జూలై 12వ తేదీ భవాన్స్ గాంధి విద్యాశ్రమ పాఠశాలలో 25 మంది అధ్యాపకులకు సహజమార్గం గురించి వివరించారు. సుముఖంగా నున్న అధ్యాపకులకు, ధ్యానం చేసుకునే వీలు కల్గిస్తానని ప్రిన్సిపాల్‌గారు, హామీ ఇచ్చారు. ప్రిసెప్టరు, సో॥ రామనాథన్, కొడైకెనాల్ అభ్యాసి సో॥ చంద్రప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**శ్రీ శంకర విద్యాలయ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాల**

2008, ఆగస్టు 8వ తేదీ 20 మంది అధ్యాపకులకు ఓపెన్ హౌస్ సదస్సు నిర్వహించుటకు కొడైకెనాల్ నుండి మిషన్‌కు ఆహ్వానము వచ్చింది. సహజ మార్గ పద్ధతి గురించి విపులమైన వివరణ ఇచ్చిన తర్వాత, ప్రిన్సిపాల్‌తో సహా 13 మంది అధ్యాపకులు సిట్టింగులు తీసుకోవడానికి సంసిద్ధత వ్యక్తపరిచారు.

**సిలిగురి, పశ్చిమ బెంగాల్**

2008, జూన్ 8వ తేదీ జల్‌పాయ్‌గురి జిల్లా పరిషత్ కళావేదికలో సిలిగురి మరియు జల్‌పాయ్‌గురి అభ్యాసీలు, ఓపెన్‌హౌస్ సదస్సు నిర్వహించారు. ప్రాంతీయ నర్సరీ పాఠశాల విద్యార్థులచే నృత్యము, పాటలతో కార్యక్రమము ప్రారంభమైనది. ప్రిసెప్టర్ల ప్రసంగాలే కాకుండా, తెరపై కంప్యూటర్ ప్రజెంటేషన్ కూడా ఇవ్వబడింది. 35 మంది అతిథులు హాజరైనారు. కొద్దిమంది పద్ధతి గురించి మరికొన్ని విషయాలు తెలుసుకున్నారు.



## జ్యోతి (కాంతి) కేంద్రాలు

### అహ్మదాబాద్ ఆశ్రమం

అహ్మదాబాద్ గాంధీనగర్ జాతీయ రహదారిపై వెళ్ళేవారికి నూతనముగా నిర్మించబడిన అహ్మదాబాద్ ఆశ్రమం కన్పించకమానదు. మాస్టరుగారు ఇంతకుముందు అమ్మదాబాద్ వచ్చినప్పుడు దీనిని ప్రారంభించారు.

భారతదేశములోని మిషన్ ధ్యానమందిరాల్లో, షడ్భుజి ఆకారములో నున్న ధ్యానమందిరము ఒక రకమైనది. ఇది ఆధునికమైనది, చూడముచ్చటగా వుంటుంది, నిర్వహణ సులభము.

అహ్మదాబాద్ పట్టణానికి 25 కి.మీ. దూరంలో 4.75 ఎకరాల స్థలంలో ఇది ఉన్నది. దీనిలో 5 ముఖ్య భవనాలున్నవి. ధ్యానమందిరము, మాస్టరుగారి కాటేజి, అభ్యాసీల డార్మిటరీలు, అపార్ట్‌మెంట్ సముదాయము, పాకశాల మరియు ఆఫీసు భవనము.

### ధ్యానమందిరము



ధ్యానమందిరము, ప్రాచీన పద్ధతిలో కాకుండా, ఒక ప్రత్యేకమైన కాంక్రీటు మెంబ్రేన్ కప్పుతో నున్న హైపార్ భవనము. ఇది షడ్భుజి ఆకారములో, స్తంభాలు లేని, విశాలమైన స్థలము. మాస్టరుగారు ఎక్కడున్నా చూడటానికి వీలుగా నిర్మింపబడింది.

ఈ రకమైన నిర్మాణములో, వేసవిలో కూడ హాలు లోపల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది. ఎందుకంటే నిర్మాణ పద్ధతి వలన ప్రక్కనున్న గాలి పైకి పోతుంది.

ఈ ధ్యానమందిరములో 2,000 మంది కూర్చునే వీలున్నది. అవసర మైనప్పుడు రెండువైపులా అదనంగా 500 మంది అభ్యాసీలు ధ్యానము చేసుకునే వీలు కల్గించవచ్చు.

### మాస్టరుగారి కాటేజి

మాస్టరుగారి కాటేజి సాంప్రదాయ పద్ధతిలో చూడముచ్చటగా వుంది. మధ్యలో కోర్టుయార్డు, దాని చుట్టూ, మాస్టరుగారి పడకగది మరియు ఆఫీసు, లివింగ్‌రూము, వంటగది మరియు అతిథుల పడకగది ఉన్నవి.

ఈ కాటేజీకి ప్రత్యేకంగా ఏటవాలుగా నున్న పైకప్పు ఉన్నది. లోపల కొయ్యతో తుది మెరుగులు, వెలుపల మంగుళూరు పెంకుతోను తుది మెరుగులు దిద్దబడినవి.



### అభ్యాసీల వసతి - పడకగదులు

ఇవి రెండంతస్థుల భవనాలు. దీనిలో 6 యూనిట్లున్నవి. 750 మంది అభ్యాసీలు సుఖంగా ఉండటానికి వీలున్నది.

ఈ డార్మిటరీ ఒక చివర అభ్యాసీ డాక్టర్లచే నడుపబడే చిన్న క్లినిక్ ఉన్నది. ఇది గ్రామప్రజలకు కూడ సేవలందిస్తుంది.

ఆరు యూనిట్లలో ఒక దానిలో దృశ్య, శ్రవణ పరికరాలు ఏర్పాటు చేయబడ్డాయి. శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు ఇందులో జరుపుకోవచ్చు.

### పాకశాల

ఇది విశాలముగా వున్నది. వంటపాత్రలు, స్టోర్ సామాన్లు పెట్టుకోవడానికి వీలుగా నున్నది. దీనిలో పాత్రలు శుభ్రము చేసుకునే వీలున్నది.

కిచెన్ పై భాగములో ఆశ్రమ మేనేజర్ నివాసము, అన్ని సౌకర్యాలు గల కార్యాలయము గలవు.



ఎల్ ఆకారములో, రెండంతస్థుల భవనములో 6 డబుల్ బెడ్‌రూములు, 9 సింగిల్ బెడ్‌రూములు ఉన్నవి.

### భవిష్య ప్రణాళిక

ఈ ఆశ్రమానికి ఒక భోజనశాల, చిన్న పిల్లలకు ఆటస్థలము, సిబ్బంది కొరకు నాలుగు ఇళ్ళు, వర్షపు నీటిని నిల్వచేసే ఏర్పాట్లు, పచ్చిక బయళ్ళు, మొక్కలు నాటుట, పుస్తకాలతో నిండిన గ్రంథాలయము ఏర్పాటు చేయుటకు ప్రణాళికలున్నవి.

మొత్తముమీదఅ హ్మదాబాద్ఆ శ్రమం,భ ారతదేశములోనిఆ శ్రమాలలోఒ క ఆభరణం. మాస్టరుగారి కృప వలన ఇది తప్పకుండా ఈ ప్రాంతీయులను ఆధ్యాత్మికముగా ప్రభావితము చేస్తుంది.

**To subscribe to this Newsletter please visit http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp**
**For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2008 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.



This message may be edited for content and is intended exclusively for the members of SRCM.